# డిటెక్టివ్ కథలు

# ముక్కోపి సాక్ష్యం

— ఎర్ల్ స్టాన్లీ గార్డ్నర్

జరిగినకథ:

జెబ్సన్ కమర్షియల్ కంపెనీ స్టేఫ్ వాల్టులోని డబ్బు ఎవరో దోచుకున్నారు. పాత క్రిమినల్ రికార్డున్న కంపెనీ ఉద్యోగి హార్వే కార్బిన్‌ని పోలీసులు అరెస్టు చేశారు. ప్రఖ్యాత లాయర్ పెర్రి మేసన్ అతని తరఫున కేసు వాదించడానికి సిద్ధమయ్యాడు. పెర్రి మేసన్ మిత్రుడైన పాల్ డ్రేక్ ఈ కేసులో జాగ్రత్తగా వుండమని హెచ్చరించాడు. కేసు విచారణ ప్రారంభమైంది. తర్వాత

ఫ్లాషర్ పెర్రి మేసన్ వేపు విజయగర్వంతో చూశాడు.

"అంటే పదిహేనో తేదీనాడు జీతాలివ్వడానికి డ్రా చేసిన నోట్ల నెంబర్లన్నీ మీ దగ్గరున్నాయంటారు. అంతేగా మిస్టర్ బెర్నాల్?" అన్నాడు.

"యస్సార్. అయితే అన్ని నోట్ల నెంబర్లూ లేవు. అన్ని నెంబర్లు నోట్ చేయడానికి చాలా సమయం పడుతుంది. ఇరవై డాలర్ల నోట్ల నెంబర్లు మాత్రం అన్నీ నా దగ్గరున్నాయి," చెప్పాడు బెర్నాల్.

"ఆ నెంబర్లు రికార్డు చేసిందెవరు?"

"బ్యాంకు వాళ్ళు."

"ఆ నెంబర్ల లిస్టు మీ దగ్గరుందా?"

"ఉంది సర్." అంటూ బెర్నాల్ ఒక లిస్టు తీసి చూపించాడు. "కొత్తవాల్టు ఏర్పాటు చేయడం కంటే అదే చౌకలో పోతుందని భావించాను" ప్రేక్షకుల్లో కూర్చున్న నెస్బిట్ వైపు కోరగా చూస్తూ అన్నాడు.

"ఈ లిస్టుని సాక్ష్యాధారంగా గుర్తించవలసిందిగా కోర్టు వారిని కోరుతున్నాను" అన్నాడు ఫ్లాషర్.

"ఒక్క నిముషం." అభ్యంతరం చెప్పాడు మేసన్. "ఈ సాక్షిని నేనో రెండు ప్రశ్నలడగాలి. ఈ లిస్టులో వున్నది మీ చేతిరాత కాదు. అవునా మిస్టర్ బెర్నాల్?" అడిగాడు.

"యస్సర్."

'అదెవరి చేతిరాత అయ్యిందీ మీకు తెలుసా?'

"ఇవాన్ హో నేషనల్ బ్యాంక్‌లో పని చేసే అసిస్టెంటు క్యాషియర్ చేతిరాత."

"ఓహ్, ఆల్‌రైట్" చెప్పాడు ఫ్లాషర్.

"ఈ లిస్టుని సాక్ష్యాధారంగా ప్రవేశపెట్టడంలో మీరు ఇబ్బంది పెట్టదల్చుకుంటే అలాగే కానివ్వండి మేసన్. మిస్టర్ బెర్నాల్ మీరు దిగండి. నేను అసిస్టెంటు క్యాషియర్నే పిలుస్తాను" అన్నాడు.

ఇవాన్ హో నేషనల్ బ్యాంకులో అసిస్టెంటు క్యాషియర్‌గా పని చేసే హ్యారీ రీడీలో కంప్యూటరు లక్షణాలు చాలా వున్నాయి. ఆ లిస్టు తన చేతుల్తో రాసిందేనని అతను గుర్తించాడు. ఇరవై డాలరు నోట్ల నెంబర్లన్నీ జాబితా రాసి ఓ కవర్లో పెట్టానని సాక్ష్యమిచ్చాడు. ఆ కవరుకు సీలు వేసి డబ్బుతో పాటు కంపెనీ వాళ్ళకే పంపేశానని చెప్పాడు.

"మీరు క్రాసెగ్జామినేషను చెయ్యొచ్చు" చెప్పాడు ఫ్లాషర్.

మేసన్ ఆ లిస్టుని పరీక్షగా చూశాడు.

"మీరిందులో రాసిన నెంబర్లని నోట్ల మీద నెంబర్లతో మీరే స్వయంగా సరి చూశారా?" రీడీని ప్రశ్నించాడతను.

"నో సర్. ఆ పని నేను స్వయంగా చేయలేదు. ఇద్దరు అసిస్టెంట్లు చేశారు. ఒకతను నెంబర్లు చదువుతుండగా సరి చూస్తే మరొకతను నేను వాటిని రాస్తుండగా సరి చూశాడు."

"పక్షానికోసారి మీరు విడుదల చేసే జీతాలు మొత్తం కలిపి సుమారు లక్ష డాలర్లుండవచ్చా?"

"ఉంటాయి సర్. బెర్నాల్ గారు కంపెనీ మేనేజరుగా చార్జీ తీసుకున్నప్పట్నుంచీ ఆదే పద్ధతిలో మేము నోట్ల నెంబర్లు రాస్తున్నాం. వరస ప్రకారం మేము నెంబర్లు రాసుకోలేదు. సింపుల్‌గా నెంబర్లు చదవడం, రాయడం— అంతే. దొంగతనం జరిగేంతవరకూ అంతకు మించి మరేం చెయ్యక్కర్లేదు. ఒకవేళ దొంగతనం జరిగితే అప్పుడు నెంబర్లన్నీ ఓ వరుస ప్రకారం తిరిగి రాయొచ్చు."

"ఇందులో ప్రతి నెంబరూ మీ చేతిరాతలోనే వుందంటారు?"

"యస్సర్. ఇంకా చెప్పాలంటే ప్రతి పేజీ అడుగునా నా సంతకం కూడా వుంటుంది, చూడండి."

"దట్సాల్" అన్నాడు మేసన్.

"ఈ లిస్టుని సాక్ష్యాధారంగా స్వీకరించవలసిందిగా మరోసారి కోరుతున్నాను" అన్నాడు ఫ్లాషర్.

"స్వీకరిస్తున్నాం" రూలింగిచ్చాడు జడ్జి హేజెల్.


"మా తదుపరి సాక్షి ఇన్స్‌పెక్టర్ ఛార్లెస్ ఆస్వోల్డ్" చెప్పాడు ఫ్లాషర్.

ఇన్స్‌పెక్టర్ బోనెక్కాడు. పొడుగ్గా సన్నగా వున్నాడతను. అతని మొహంలో నెమ్మదస్తుడి లక్షణాలున్నాయి.

"ఈ కేసులో ముద్దాయి మీకు తెలుసా?" అడిగాడు డిస్ట్రిక్ట్ అటార్నీ.

"తెలుసు."

"ముద్దాయి భార్య తెలుసా?"



# పెర్రీమేసన్ పరిశోధన

"తెలుసు."

"దొంగతనం జరిగిన రోజు ఉదయం మీరు ముద్దాయి భార్యని ప్రశ్నించారా?"

"ప్రశ్నించాను."

"అంతకు ముందురోజు రాత్రి ఆవిడ భర్త ఏమేం చేశాడని మీరావిడ్ని అడిగారా?"

"జస్ట్ మూమెంట్" అన్నాడు మేసన్.

"ఈ ప్రశ్నకు నేను అభ్యంతరం చెబుతున్నాను.. ముద్దాయి భార్యతో ఇన్స్పెక్టర్ మాట్లాడిన విషయాలేవైనా సరే ముద్దాయికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టడానికి వీల్లేదు. అదీగాక ఈ రాష్ట్రంలో భర్తకు వ్యతిరేకంగా భార్య సాక్ష్యం చెప్పగూడదు. ఆమె చెప్పిన మాట సాక్ష్యాధారంగా ప్రవేశపెట్టడం పరోక్షంగా ఆ సూత్రాన్ని ఉల్లంఘించడమే. అంతేగాకుండా ఈ ప్రశ్న హియర్ సే ఎవిడెన్స్‌కు విలువ కల్పిస్తోంది. కాబట్టి అందుకు కూడా ఈ ప్రశ్నకు నేను అభ్యంతరం చెబుతున్నాను."

జడ్జి హేజెల్ సాలోచనగా చూశాడు. "మేసన్ చెబుతున్నమాట నిజమేనని నాకూ అనిపిస్తోంది" అన్నాడు.

"అయితే ఈ విధంగా అడుగుతాను. చూడండి ఇన్స్పెక్టర్. పదిహేనో తేదీ ఉదయం ముద్దాయి భార్య దగ్గర్నుంచి మీరేమైనా డబ్బు తీసుకున్నారా?" అన్నాడు ఫ్లాషర్.

"ఈ ప్రశ్న అసమంజసం, అప్రస్తుతం, అనవసరం. నేను అభ్యంతరం చెబుతున్నాను" అన్నాడు మేసన్.

"యువరానర్," కోపంగా అన్నాడు ఫ్లాషర్.

"మా కేసులోని సాక్ష్యమంతా అందులోనే వుంది. దొంగతనంలో పోయిన డబ్బులో రెండు ఇరవై డాలరు నోట్లు ముద్దాయి భార్యదగ్గర దొరికాయని నిరూపించడమే మా ఉద్దేశం" చెప్పాడు.

"ఆ నోట్లని ముద్దాయే తన భార్యకిచ్చాడని ప్రాసెక్యూషన్‌వారు నిరూపిస్తేనే గానీ ఈ సాక్ష్యం ప్రవేశపెట్టడానికి వీలుండదు" అన్నాడు మేసన్.

"అదే మా పాయింటు. ఆ నోట్లని ముద్దాయే తన భార్యకిచ్చాడు" అన్నాడు ఫ్లాషర్.

"అది మీకెలా తెలుసు?" అడిగాడు మేసన్.

"ఆవిడే ఇన్స్పెక్టర్‌తో చెప్పింది."

"అది హియర్ సే," చురుగ్గా అన్నాడు మేసన్.

జడ్జి హేజెల్ న్యాయపీఠం మీద ఇబ్బందిగా కదిలాడు. "ఇక్కడ మనం చిత్రమైన పరిస్థితిలో చిక్కుకున్నాం. ముద్దాయి భార్యని మీరు సాక్షిగా పిలవనూ లేరు, ఆవిడ ఇన్స్పెక్టర్‌తో చెప్పిన మాట సాక్ష్యంగా ప్రవేశపెట్టనూ లేదు" అన్నాడాయన.

"యువరానర్" డెస్పరేట్‌గా అన్నాడు ఫ్లాషర్.

"ఉమ్మడి ఆస్తి చట్టం అనేది మనకొకటుంది. శ్రీమతి కార్బిన్ దగ్గర ఆ డబ్బు దొరికింది. ఆవిడ ముద్దాయి భార్య కాబట్టి అది ఉమ్మడి ఆస్తి అవుతుంది. ఆ విధంగా ఆ ఆస్తిలో అతనికీ వాటా వుంది."

"ఆ మాట నేనూ ఒప్పుకుంటాను. మీరా ఇరవై డాలరు నోట్లు ప్రవేశపెట్టండి. డిఫెన్సు వారి అభ్యంతరాన్ని నేను కొట్టి పారేస్తాను" చెప్పాడు జడ్జి హేజెల్.

ఆ నోట్లని కోర్టులో ప్రవేశపెట్టడం వాటిని సాక్ష్యాధారాలుగా స్వీకరించడం జరిగింది.

"క్రాసెగ్జామినేషను చెయ్యండి," ముక్తసరిగా అన్నాడు ఫ్లాషర్.

"ఈ సాక్షిని నేనేమీ ప్రశ్నించబోవడం లేదు. అయితే ఫ్రాంక్ బెర్నాల్‌ని నేనింకా క్రాసెగ్జామినేషన్ చేయాల్సి వుంది. బ్యాంకు లిస్టుని సాక్ష్యాధారంగా ప్రవేశపెట్టడం కోసం మీరాయన్ని మధ్యలో బోను



దిం పేశారు. ఆయన్ని క్రాసు పరీక్ష చేసే అవకాశం నాకు రాలేదు'' అన్నాడు మేసన్.

''అయాం సారీ! బోనెక్కండి మిస్టర్ బెర్నాల్, అన్నాడు ఫ్లాషర్. ఇరవై డాలరు నోట్లని సురక్షితంగా ప్రవేశ పెట్టగలడంతో అతని గొంతు అవసరానికి మించి సాఫీగా వుంది.

''ఈ లిస్టు రాసిన కాగితం ఇవాన్ హో నేషనల్ బ్యాంకుకు చెందింది. అంతేనా?'' అడిగాడు మేసన్.

''అవును. అంతేసర్.'' చెప్పాడు బెర్నాల్.

''ఇందులో చాలా పేజీలున్నాయి. లిస్టు చివర అసిస్టెంటు క్యాషియర్ సంతకం వుంది.''

''యస్సర్.''

''అంతేకాకుండా ప్రతి పేజీ చివర అసిస్టెంటు క్యాషియర్ తన ఇనీషియల్ వేశాడు.''

''యస్సర్.''

''జీతాల డబ్బు దొంగతనం జరక్కుండా ఆప డానికి మీరు తీసుకున్న చర్య ఇదేనంటారా?''

''దొంగతనం జరక్కుండా ఆపడానిక్కాదు, మిస్టర్ మేసన్. ఒకవేళ దొంగతనం జరిగితే పోయిన డబ్బు మళ్ళీ దొరకడానికి.''

''వాల్టు పాతబడిపోయిందని నెస్బిట్ గారు చెప్పిన అభ్యంతరానికి సమాధానంగా మీరా చర్య తీసుకున్నారు. అవునా?''

''అవును. నేను తీసుకున్న చర్యల్లో అదొక భాగం. ఇక్కడ నేనో మాట చెప్పక తప్పదు. నేను మేనేజరుగా చార్జి తీసుకునేంత వరకూ నెస్బిట్ ఆ వాల్టు గురించి ఎప్పుడూ అసంతృప్తి వ్యక్తం చేయలేదు. నేను మేనేజరుగా వచ్చాకే ఆ విషయం లేవనెత్తాడు. ఆ విధంగా నన్ను ఇబ్బంది పెట్టడానికి తను ప్రయత్నిస్తున్నాడని నేను భావించాను'' అంటూ పెదాలు బిగించాడు బెర్నాల్. తర్వాత ఇంకా ఇలా అన్నాడు. ''మిస్టర్ నెస్బిట్ తనే మేనేజరు కావాలని ఆశించాడు. తనకు బదులు నేనే మేనేజరయేసరికి నిరాశ పడ్డాడనుకుంటాను. మేనేజరవాలని తానింకా ఆశ పడుతున్నాడనే నా నమ్మకం.''

కోర్టు హాల్లో ప్రేక్షకుల మధ్య కూర్చున్న రాల్ఫ్ నెస్బిట్ అతనివైపు గుడ్లురిమి చూశాడు.

''పధ్నాలుగో తేదీ రాత్రి మీరు ముద్దాయితో మాట్లాడారా?'' బెర్నాల్ ని ప్రశ్నించాడు మేసన్.

''మాట్లాడాను.''

''తనని ఉద్యోగం లోంచి తీసేస్తున్నారని చెప్పి వెంటనే ఆ ప్రాంతం విడిచిపెట్టి పొమ్మన్నారు. అవునా?''

''పొమ్మన్నాను.''

''అలా పొమ్మన్నప్పుడు అతనికి రావలసిన జీతం నగదు రూపంలో ఇచ్చారా?''

''వాల్టులోని చిన్న సొరుగులోంచి నా సమక్షంలోనే నెస్బిట్ అతనికి రావలసిన జీతం డబ్బు చెల్లించాడు.''

''ప్రాసెక్యూషను వారు సాక్ష్యాధారంగా ప్రవేశ పెట్టిన రెండు నోట్లూ ఆ విధంగా చెల్లించిన డబ్బులోనివే నంటాను. కాదంటారా?''

బెర్నాల్ తల అడ్డంగా వూపాడు. ''ఆ విషయం గురించి నేనూ ఆలోచించాను. అలా జరిగి వుండడం అసాధ్యం. ఆ సమయంలో ఆ నోట్లు మాకు అందుబాటులో లేవు. బ్యాంకు వాళ్ళు ఆ డబ్బుని సీలు వేసిన ప్యాకేజీల్లో పంపించారు. ఆ రెండు నోట్లూ ఆ ప్యాకేజీల్లోనే వున్నాయి.''

''మరి నెంబర్ల లిస్టు?''

''అది సీలు వేసిన కవర్లో వచ్చింది. డబ్బుని వాల్టులో పెట్టాం. ఆ లిస్టుని నా డెస్కులో వుంచి తాళం వేశాను.''

''ఆ రెండు నోట్లూ పధ్నాలుగో తేదీ రాత్రి మీ చేతికి గానీ నెస్బిట్ చేతికిగానీ అందుబాటులో లేవని ప్రమాణ పూర్వకంగా చెప్పడానికి మీరు సిద్ధంగా వున్నారా?''

''సిద్ధంగా వున్నాను.''

''దట్సాల్. క్రాసెగ్జామిషను పూర్తయ్యింది.'' చెప్పాడు మేసన్.

''నేను రాల్ఫ్ నెస్బిట్ ని పిలవదల్చుకున్నాను. ఈ సంఘటనలు జరిగిన సమయాన్ని ఇచ్చితంగా నిర్ధారించాలనుకుంటున్నాను యువరానర్'' అన్నాడు డిస్ట్రిక్ట్ అటార్నీ ఫ్లాషర్.

''మంచిది. మిస్టర్ నెస్బిట్, ముందుకు రండి.'' అన్నాడు జడ్జి హేజెల్.

రాల్ఫ్ నెస్బిట్ ప్రాథమిక ప్రశ్నలకు సమాధానాలు చెప్పి సాక్షికోసం కేటాయించిన కుర్చీలో కూర్చున్నాడు.

''ఈ నెల పధ్నాలుగో తేదీన ముద్దాయికీ ఫ్రాంక్ బెర్నాల్ గారికీ మధ్య సంభాషణ జరిగినప్పుడు మీరక్కడున్నారా?'' అడిగాడు ఫ్లాషర్.

''ఉన్నాను సర్.''

''ఆ సంభాషణ ఏ వేళప్పుడు జరిగింది?''

''రాత్రి ఎనిమిధన్నర గంటలకు.''

''ఆ సంభాషణ గురించిన వివరాలు నేను మిమ్మల్ని అడగను. నేనడిగే ప్రశ్నలు వినండి. ఆ సంభాషణ ఫలితంగా ముద్దాయిని ఉద్యోగంలోంచి తొలగిస్తూ కంపెనీ పరిసరాలు వదిలిపెట్టి వెళ్ళి పొమ్మనడం జరిగింది. అవునా కాదా?''

''అవును సర్.''

''ముద్దాయికి రావలసిన జీతం ఇచ్చేయడం కూడా జరిగిందా?''

''జరిగింది సర్. క్యాష్ నేనే స్వయంగా సేఫ్‌లోంచి తీశాను.''

''ఆ సమయంలో జీతాల డబ్బు ఎక్కడుంది?''

''సేఫ్‌లోని అరలో సీలు చేసిన ప్యాకెట్లలో వుంది. నేను క్యాషియర్ని కాబట్టి ఆ అరకు సంబంధించి

## జోక్స్ బాక్స్

### అదీ

ఒరే నాగరాజు మీ ఆవిడ నిన్ను ఎప్పుడూ ఏమీ అనదు అంటావు. అయినా ఆవిడంటే అంత భయపడతావేమిరా? అని అడిగాడు ఆదిశ్రీ.

''కొడుతుంది కాబట్టే'' అన్నాడు నాగరాజు.


—ముందూరి వీరభద్రరావు

### ఫ్రెండ్స్

''ఏంటోదినా మీ ఆయన జైలుకెళ్ళారే! ఎలా ఉందట అక్కడ'' సావిత్రి

''ఏం చెప్పమంటావ్ వదినా ఆయన ఏ జన్మలో చేసిన పుణ్యమోగాని జైలులో ఆయనకందరు పెద్ద పెద్ద వ్యాపారవేత్తలు, ఫ్రెండ్స్ అయ్యారు'' నవ్వుతూ అండాలు.

—ఎమ్. లక్ష్మీనారాయణ



### అన్నాడు

రమణ: ఏంటి! ఆ శ్రీనుగాడు నిన్ను బ్లాక్ మెయిల్ చేస్తున్నాడా? వరికి పొగులు పెడతా. ఏమన్నాడో చెప్పు!? (ఆవేశంగా)

గౌరి: మా ఆయనకి చెప్తానన్నాడు!

రమణ: !!! ? !!!

—పి. శ్రీవాసు

### బాధ

''పక్కింటు ఆవిడ మరణిస్తే అలా ఏడిచావేం'' ప్రశాంత్‌తో, ప్రవీణ్.

''ఆమె మా ఆఫీసులో టైపిస్టు'' అందుకే!

—ఎమ్. లక్ష్మీనారాయణ

### కళకళ

ఓ క్రొత్త జంటను ఓ దూరదర్శన్ ఉద్యోగి ఈ విధంగా దీవించాడు.

''మీ జీవితం మూడు వార్తలు, ఆరు అడ్వర్టైజ్ మెంట్స్‌లా కలర్ టి.వి.లా కళకళ లాడుతూ ఉండాలి.''

— ముందూరి వీరభద్రరావు.

న ఒకే ఒక్క తాళం చెవి నా దగ్గరే వుంటుంది. అంతకు ముందు ఆనాటి మధ్యాహ్నం నేనే ఇవాన్ హో సిటీకి వెళ్ళి సీలు వేసిన డబ్బు పాకెట్లు రిసీవ్ చేసుకున్నాను. వాటితోపాటు నోట్ల నెంబర్లున్న కవరు కూడా తీసుకున్నాను. నేనే స్వయంగా ఆ డబ్బుని వాల్టులో పెట్టి భద్రంగా తాళం వేశాను."

"మరి ఆ నెంబర్ల జాబితా?"

"మిస్టర్ బెర్నాల్ దాన్ని తన డెస్కులో పెట్టి తాళం వేశారు."

"క్రాసు పరీక్ష చెయ్యండి" అన్నాడు ఫ్లాషర్.

"నో క్వశ్చన్స్" చెప్పాడు మేసన్.

"ఇదే మా కేసు యువరానర్," అన్నాడు ఫ్లాషర్.

"మాకు కొద్ది నిముషాలు విరామం కావాలి" జడ్జిని కోరాడు మేసన్.

"సరే. కానీ ఎక్కువ సమయం తీసుకోకండి" అన్నాడు జడ్జి.

పాల్ డ్రేక్, డెలా స్ట్రీట్ ఉన్న వైపు తిరిగాడు మేసన్.

"అదీ సంగతి. నువ్విప్పుడు సాక్ష్యాధారాన్ని ఎదుర్కో, వాలి పెర్రీ" అన్నాడు డ్రేక్.

"ముద్దాయి చేత సాక్ష్యం చెప్పిస్తారా?" అడిగింది డెలా స్ట్రీట్.

మేసన్ తల అడ్డంగా వూపాడు. "అలా చేయడం కోరి పీకల మీదికి తెచ్చుకోవడమే అవుతుంది. క్రిమినల్‌గా అతనికి పాత రికార్డుంది. అదీకాక లా ఏమిటంటే మనం ఒక సంభాషణలోని కొంత భాగాన్ని చెప్పిస్తే మన ప్రత్యర్థి క్రాసు పరీక్ష ద్వారా ఆ సంభాషణ పూర్తి పాఠాన్ని బయటికి లాగొచ్చు. కార్బిన్ ఉద్యోగం పోయిన రోజు సాయంత్రం అతనికీ బెర్నాల్‌కీ సంభాషణ జరిగింది. కార్బిన్ తనకున్న పాత క్రిమినల్ రికార్డు విషయంలో అబద్ధం చెప్పాడన్నదే ఆ సంభాషణ సారాంశం. ఆ విషయంలో అతను అబద్ధం చెప్పాడనడంలో సందేహం అక్కర్లేదు."

"ఇప్పుడు కూడా అతను అబద్ధమే చెబుతున్నాడు. అతనే దొంగ. ఈ కేసు నువ్వు ఓడిపోక తప్పదు. దానికంటే కార్బిన్ చేత నేరం ఒప్పించి ఫ్లాషర్‌తో మాట్లాడి శిక్ష తగ్గించే మార్గం చూడు" సలహా ఇచ్చాడు డ్రేక్.

"లాభం లేదు. ఫ్లాషర్ ఎలాంటి బేరానికీ ఒప్పుకోడు. నన్ను ఓడించిన క్రెడిట్ కొట్టేయాలనే ఆలోచనలో వున్నాడతను. ఒక్క నిమిషం పాల్ నాకో అయిడియా వచ్చింది" అంటూనే వున్నట్టుండి గిరుక్కున వెనక్కి తిరిగి న్యాయపీఠం వైపు చకచకా నడిచాడు మేసన్.

— ఈ కథకు ముగింపు వచ్చేవారం.

# అయోమయం-మయోఅయం

## "ఎవరి వేలితో వారి కన్ను పొడవటం"

ఒక పని బాగా జరగాలంటే— ఆ పనిని గురించి బాగా తెలిసినవారికే పని అప్పగించాలి. అప్పుడే ఆ పని విజయవంతమౌతుంది. జె.వి. రేంక్ చెప్పిన ఉదాహరణకు Sir Owain Jenkins Quote వేశారు ఒక సందర్భంలో. "నీ దగ్గరున్న గుడ్లన్నీ వేరు వేరు బుట్టల్లో పెట్టి కోడికప్పగించు. అనతికాలంలో మరిన్నిగుడ్లు పొందగలవు. అంటె నీ కంటె— ఆ పని వాటికే బాగా తెలుసు కనక నీ వ్యాపారం అభివృద్ధి చెందుతుంది" అని.

ఇటీవల మనకు "పరిశ్రమలు (అన్నిరకాల) ఖాయిలా పడటం" గురించి ఎక్కువగా వినబడుతోంది. దీనికి కారణం— పని గురించి అవగాహన లేని వారిని ఆ పరిశ్రమల్లో అధికారులుగా నియమించటం. దీనికుదాహరణగా ఇటీవల నష్టాల్లో నడుస్తున్న కొన్ని ప్రముఖ పరిశ్రమల్ని చెప్పుకోవచ్చు. దీనివల్ల "No enterprise is making its proper contribution to progress, nor dischrging its obligation to the society which supports it, unless it generate surpless capital to start new enterprises or to expand and improve presentunes" అన్న L.D. Mudie మాటలు నిజమవుతున్నాయి. దీని కంతటికూ చికిత్స ఏమిటంటే సరైన హోదాలో సరైన వ్యక్తిని నియమించటం. ("...if the rightmen are trained and available to Vacancies then the organization runs smoothly....- Mudie)

అది లేకనే (Right man in the right place) అనేక పరిశ్రమలు ఖాయిలా పడటమో మూతపడటమో జరుగుతోంది. ఫలితంగా నేడు రాష్ట్రంలో 130దాకా భారీ,మధ్యతరహా పరిశ్రమలు ఖాయిలా పడినట్లుగా పారిశ్రామిక, ఆర్థిక పునర్నిర్మాణం మండలి నమోదు చేయటం జరిగింది.

ఇందుకు కారణాలు రెండు. ఒకటి పైన చెప్పిన విధంగా సరైన అవగాహనలేని వ్యక్తులు ఆయా పరిశ్రమల నిర్మాణ బాధ్యత వహించటం. రెండవది మరింత ముఖ్య కారణమైనది. రాజకీయ వత్తిడులకు లోనైన ప్రభుత్వ విధానాలు. (political pressaves in government can oftern be reflected in pressure on the company) ఈ రెండవ కారణానికి అంతర్గతంగా ఏదేని ద్రవ్యమారక విధానం యొక్క ప్రభావం కూడా (ఆ పరిశ్రమల విధానాలకు అంతగా సంబంధం లేకపోయినా) ఎంతగానో ఉంది. ఇవన్నీ ఆలోచిస్తే— "జబ్బొకటైతే, మందొకటన్న" విషయం స్పష్టం అవుతోంది.

దీనికి తోడు— కారణం ఏదైనా కానివ్వండి— పరిశ్రమల్లో "పనిగంటలు వృథా అవటం" (warking of the man hours) పరిశ్రమలు దెబ్బతినటానికి అగ్నికి ఆజ్యంగా పని చేస్తున్నాయి. కార్మిక యాజమాన్య సయోధ్యత కుంటుపడటం, పరస్పర సహకార లోపం వల్ల కూడా పరిశ్రమలు దెబ్బతింటున్నాయి. దీనికి విరుగుడుగా కార్మికులకు యాజమాన్యంలో భాగస్వామ్యం ఇవ్వటం జరిగింది. అయినా ఆశించినంతగా ఫలితాలు చేకూరలేదు. దీనికి కారణాల గురించి తీవ్రంగా ఆలోచించాల్సి ఉంది. వేతనాలు, బోనస్, పని గంటలు మొదలైన విషయాల్లో ఈ రెండు వర్గాల్లోను భేదాభిప్రాయాలుండటమే దీనికి కారణంగా కనిపిస్తోంది. అయినా ఈ "సంయుక్తసలహా" సంఘం యొక్క అవసరం ఎంతైనా ఉందని Bagavam Tulpule అభిప్రాయపడ్డారు.

కాబట్టి మనసుంటె మార్గముంటుందన్నట్లుగా యాజమాన్యం, కార్మికనేతలు పరస్పరావగాహనతో వ్యవహరిస్తే పరిశ్రమలు కుంటుపడటం చాలా వరకూ తగ్గిపోతుంది.

కొన్ని ఖాయిలా పడిన పరిశ్రమల్ని పునర్వ్యవస్థీకరించటానికి ఆయా పరిశ్రమలలోని కార్మికులకు ఆయా పరిశ్రమల్ని అప్పగించాలన్న ప్రస్తుతం ప్రభుత్వం విధానాల్ని రూపొందిస్తోంది. (సర్‌సిల్క్, ఏ.పి. కార్బైడ్స్ లాంటివి కొన్ని). ఈ ముసాయిదా రూపంలో— ప్రభుత్వం పునరుద్ధరణలకు గాని— స్వయం ఉపాధి పథకాల ద్వారా కాని ఎలాంటి సలహా సహకారాలందిస్తారన్నదింకా స్పష్టం కాలేదు.

ఇది తీవ్రమైన ఆలోచనీయాంశం. ఒక విధంగా ఆలోచిస్తే... చాలా జాగ్రత్తగా...

— భమిడిపాటి కృష్ణమూర్తి.